క్లుప్తంగా

ఎరువుల దుకాణాల తనిఖీ



తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

ధర్మవరం రూరల్: రైతులకు నకిలీ ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ వ్యవసాయాధికారి జె. వాసు ప్రకాష్, సబ్ ఇన్‌స్పెక్టర్ పి. శేషగిరి హెచ్చరించారు. శనివారం ధర్మవరం మండల కేంద్రంలోని కిసాన్ అగ్రి క్లినిక్ పురుగు మందుల దుకాణాన్ని తనిఖీ చేశారు. రూ. 28,790 విలువైన పురుగు మందుల్లో వ్యత్యాసాలు ఉండటంతో సీజ్ చేశారు.

విద్యా సామగ్రి అందజేత

ధర్మవరం అర్బన్: పట్టణానికి చెందిన మడకం చౌడయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మడకం చందు సహకారంతో పట్టణంలోని సుందరయ్యనగర్ శ్రీ గణేష్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం 450 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందించారు. వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జ్ కోటిరెడ్డి బాలిరెడ్డి, భానుప్రకాష్, హెచ్ఎం షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.

భవనాలు పూర్తి చేయండి

పుట్టపర్తి అర్బన్: నిర్మాణ దశలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల భవనాలను త్వరగా పూర్తి చేయాలని ఐసీడీఎస్ పీడీ లక్ష్మీకుమారి ఆదేశించారు. పెడపల్లి-1, పెద్దతండా, మార్లపల్లి, రాచువారిపల్లి, గువ్వలగుట్టపల్లి గ్రామాల్లో నిర్మాణ దశలో ఉన్న భవనాలను శనివారం ఆమె పరిశీలించారు.

ఆర్టీసీ బలోపేతానికి కృషి

ధర్మవరం అర్బన్: ఆర్టీసీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఉద్యోగులంతా కష్టపడాలని డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ మోహన్‌కుమార్ సూచించారు. స్థానిక ఆర్టీసీ డిపోలోని గ్యారేజ్‌లో మెకానిక్‌లకు ఆధునిక సాంకేతికతపై అవగాహన కల్పించారు. బస్సులను కండీషన్‌లో ఉంచి ఆదాయం వచ్చేలా చూడాలని సూచించారు. డిపో మేనేజర్ మోతిలాల్‌నాయక్ పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని పార్థసారథినగర్ సాయిబాబా ఆలయ సమీపంలో శనివారం పోలీసులు తనిఖీ చేశారు. అటుగా వచ్చిన కారును సోదా చేయగా వైఎస్సార్ జిల్లాకు చెందిన కటికరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కొమ్మ శివ లింగారెడ్డి కర్ణాటక మద్యం తరలిస్తున్నట్లు తేలింది. వారి వద్ద నుంచి రూ.56,546లు విలువైన 1,459 కర్ణాటక టెట్రా ప్యాకెట్లు, 9 ఫుల్ బాటిళ్లు, కారు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సుబ్రమణ్యం తెలిపారు.

అయ్యప్ప మాలధారణ

ధర్మవరం అర్బన్: పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి భజన మందిరంలో శనివారం గురుస్వామి అంబటి సతీష్‌కుమార్ భక్తులకు మాలధారణ చేశారు. ఓనం పండుగకు శబరిమలకు వెళ్లే భక్తుల కోసం మాలధారణ వేస్తున్నామని గురుస్వామి తెలిపారు.

గుంతలోకి దూసుకెళ్లిన బస్సు



కనగానపల్లి: బెంగళూరు నుంచి రాయచూరు వెళ్తున్న ప్రైవేట్ బస్సు శనివారం వేకువ జామున మామిళ్లపల్లి వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కన గుంతలోకి దూసుకెళ్లింది. ముళ్ల చెట్లను తగిలి ఆగిపోయింది. ఆ సమయంలో బస్సులో 35 ప్రయాణికులు ఉన్నారు. ఎవరికీ ఎలాంటి హాని జరగలేదు.

ఇద్దరికి తీవ్ర గాయాలు

తనకల్లు: మండల పరిధిలోని మండ్లిపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బిహార్‌కు చెందిన ప్రమోద్‌కుమార్, షాదాబ్‌కుమార్ గాయపడ్డారు. వీరు నల్లచెరువులోని ఓ మిషన్‌లో పనిచేస్తున్నారు. శనివారం కొక్కంటిక్రాస్‌కు బైక్‌లో వెళ్తూ మండ్లిపల్లి మలుపు వద్ద అదుపు తప్పి కింద పడి గాయపడ్డారు. వీరిని కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలి

పుట్టపర్తి టౌన్: వడ్డెర్లకు అన్ని రాజకీయ పార్టీలు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలని ఆ సంఘం నాయకులు కోరారు. శనివారం పుట్టపర్తి పట్టణంలోని సాయిసదన్‌లో పార్టీలకు అతీతంగా జిల్లా వడ్డెర్ల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వడ్డెర్లకు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీ టికెట్ కేటాయించినా ఐకమత్యంగా గెలిపించుకోవాలని తీర్మానించారు. మల్లెల జయరాం, వెంకటనారాయణ, పోలన్న, రాజు,మారెప్ప, సంజీవరాయుడు, చక్రపాణి, సుధాకర్, మనోహర్, క్రిష్టప్ప, రామచంద్ర, పెద్దన్న, కుళ్లాయప్ప, గంగులప్ప పాల్గొన్నారు.

లాటరీ టికెట్ల విక్రేత అరెస్ట్

కదిరి టౌన్: స్థానిక బజారులో లాటరీ టికెట్లు విక్రయిస్తున్నట్లు సమాచారంతో సీఐ మధు శనివారం రాత్రి దాడులు నిర్వహించారు. హరికిషోర్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రూ. 21 వేల నగదు, లాటరీ టికెట్లు స్వాధీనం చేసుకున్నారు.

బాలలు బడిలో ఉండాలి

ధర్మవరం రూరల్: బాలలు బడి బయట కాకుండా బడిలో ఉండాలని ఎంపీడీఓ సౌజన్య కుమారి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జీఈఆర్(గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో)పై వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీస్, సీఆర్‌పీలకు అవగాహన కల్పించారు.

వలంటీర్లకు వందనం

ప్రాణాలకు తెగించి సేవలు



తీర్థప్రసాద్‌కు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ ఆసిఫ్(ఫైల్)

కదిరి టౌన్: అవి ఎంతో మందిని నిర్దయగా కరోనా వైరస్ బలితీసుకుంటున్న రోజులు. ఇక కరోనాకు గురైన వారి ఇంటి పరిసరాల్లోకి వెళ్లాలంటే ప్రాణాలు వదలుకోవాల్సిందేనన్న భయం ప్రజల్లో పాతకుపోయింది. ఆ సమయంలో వలంటీర్లు కరోనా బాధితులకు అండగా నిలిచి ప్రాణాలు కాపాడారు. కదిరి పట్టణంలోని గంగిరెడ్డిపల్లి కాలనీలో ఉన్న దివ్యాంగుడు తీర్థప్రసాద్‌కు కరోనా సోకినప్పుడు బంధువులు కూడా కన్నెత్తి చూడలేదు. అతన్ని ఎవరూ పలుకరించిన పాపాన పోలేదు. ఆ సమయంలో 31వ వార్డు ఖాజానగర్ చెందిన వలంటీర్ ఆసిఫ్ రోజూ తీర్థప్రసాద్‌కు భోజనం ఏర్పాటు చేశారు. కరోనా గురించి భయపడాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు. వార్డులో కరోనా సోకిన వారికి నిత్యావసరాలు అందజేశారు. వార్డు ఏఎస్ఎం ఇచ్చిన మందుల కిట్లు, పౌష్టికాహారం అందజేశారు.

వలంటీర్ వల్లనే బతికి బయటపడ్డా



కరోనా వచ్చిన సమయంలో మా ప్రాంతం రెడ్‌జోన్‌లో ఉండేది. వలంటీర్ రోజూ వచ్చి ఆరోగ్య పరిస్థితులపై ఆరాతీశారు. నాకు ధైర్యం చెప్పాడు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశాడు. దీంతో కరోనా నుంచి త్వరగా కోలుకున్నాను. -తీర్థప్రసాద్

లాక్‌డౌన్‌లో 170 కిలోమీటర్లు ప్రయాణించి..



బెంగళూరుకు వెళ్లి వసుంధరమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సురేష్‌కుమార్ (ఫైల్)

అమడగూరు: కరోనా విజృంభించిన సమయంలో లాక్‌డౌన్ విధించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఓడిచెరువుకు చెందిన గ్రామ వలంటీర్ సురేష్‌కుమార్ 170 కిలోమీటర్లు ప్రయాణించి పింఛన్ అందజేశాడు. ఓడిచెరువుకు చెందిన మాజీ ఎంపీపీ వసుంధరమ్మకు 2021 జూన్ నెలలో కరోనా సోకింది. చికిత్సల నిమిత్తం ఆమెను బెంగళూరు ఆస్పత్రిలో చేర్పించారు. ఆ సమయంలో పింఛన్ల పంపిణీ వచ్చింది. లాక్‌డౌన్‌తో ఇబ్బందులు ఉన్నా వలంటీర్ సురేష్‌కుమార్ 1వ తేదీనే బెంగళూరుకు వెళ్లి వసుంధరమ్మకు వృద్ధాప్య పింఛన్ అందజేశాడు.

వలంటీర్ సేవలు అభినందనీయం



2021 సెకెండ్‌వేవ్‌లో మా అమ్మకు కరోనా సోకితే గ్రామంలోకి రాకూడదని బెంగళూరులో ఉండిపోయాం. వలంటీర్ సురేష్‌కుమార్ అక్కడకు వచ్చి మా అమ్మకు పింఛన్ అందజేశాడు. అనంతపురానికి కూడా వెళ్లి పలువురు లబ్ధిదారులకు పింఛన్‌ను అందజేశాడు. వలంటీర్ల నియామకం ఎంతో ఉపయోగకరంగా ఉంది. -సందీప్, ఓడిచెరువు

స్త్రీ, శిశు సంక్షేమ కమిటీకి కల్పలతారెడ్డి ఎంపికపై హర్షం

ఎన్‌పీకుంట: శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం ఏర్పాటు చేసిన అసెంబ్లీ కమిటీలలో స్త్రీ, శిశు సంక్షేమ కమిటీకి వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి ఎంపికపై మండల వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నాయకులు గంగాధర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, ఆంజినేయులునాయక్, శివయ్య మాట్లాడుతూ కల్పలతారెడ్డి ఎమ్మెల్సీ అయినప్పటి నుంచి ఉపాధ్యాయుల సమస్యలను ఎన్నింటినో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారన్నారు. 98 డీఎస్సీ అభ్యర్థుల నియామకానికి కృషి చేశారని పేర్కొన్నారు.

విరాట పర్వం పఠనం

ముదిగుబ్బ: ఒలిమిచెర్లోపల్లి గ్రామంలో వర్షం కోసం శనివారం విరాట పర్వం పఠనం చేశారు. గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విరాట పర్వం పఠనంతో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని గ్రామస్తులు తెలిపారు.

ప్రజలకు మంచి చేసేందుకే 'జగనన్న సురక్ష'

- ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి



కె.పూలకుంటలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

నల్లచెరువు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మంచి జరుగుతోందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని కె.పూలకుంట సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగనన్న సురక్ష ద్వారా 11 రకాల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. అనంతరం 820 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. స్పెషల్ ఆఫీసర్ సూర్యానారాయణ, ఎంపీడీఓ శకుంతల, తహసీల్దార్ రవికుమార్, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ యూసుఫ్, శ్రీనాథ్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

ఎన్‌పీకుంట: మండల పరిధిలోని ధనియానిచెరువులో శనివారం నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి హాజరయ్యారు. అనంతరం వివిధ సమస్యలపై 690 టోకెన్లు జనరేట్ చేయగా 659 సమస్యలను పరిష్కరించి సర్టిఫికెట్లు అందజేశారు.

తలుపుల: మండలంలోని ఉడమలకుర్తి గ్రామ సచివాలయం ఆవరణలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు.

కదిరి అర్బన్: ఎగువపల్లి గ్రామంలో శనివారం ఎంపీడీఓ అంజనప్ప ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై 372 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు.

అమడగూరు: కసముద్రం గ్రామ పంచాయతీలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 594 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లను అధికారులు మంజూరు చేశారు.

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం వెంకటగారిపల్లి సచివాలయంలో శనివారం 1010 సేవా సర్టిఫికెట్లు అందజేశారు. పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి,మండల ప్రత్యేకాధికారి శుభదాస్, ఎంపీపీ ఏవీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి: బుక్కపట్నం సచివాలయం-1, 2లో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. జిల్లా అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, గోవర్దన్‌రెడ్డి తదితరులు పాల్గొని సర్టిఫికెట్లు అందజేశారు.

ముదిగుబ్బ: ముదిగుబ్బ, బూదనంపల్లి గ్రామాలలో శనివారం జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

నల్లమాడ: వంకరకుంట గ్రామ సచివాలయం పరిధిలో శనివారం అధికారులు 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. 840 ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఆధార్ సేవ, ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయగా ప్రజలు వాటి సేవలను వినియోగించుకున్నారు.

కనగానపల్లి: నరసంపల్లిలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు.

చెన్నేకొత్తపల్లి : ప్యాదిండి గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 500 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

రామగిరి: మాదాపురంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు.

తాడిమర్రి: స్థానిక సచివాలయం-2లో వీఓఆర్‌డీ కామాక్షి అధ్యక్షతన శనివారం జరిగిన జగనన్న సురక్ష క్యాంపులో ధర్మవరం ఆర్డీఓ తిప్పేనాయక్ పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు.

తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీనే లక్ష్యం

- 21 నుంచి ఇంటింటి సర్వే
- ఆర్డీఓ భాగ్యరేఖ



అఖిల పక్ష నాయకులు, అధికారులతో చర్చిస్తున్న ఆర్డీఓ భాగ్యరేఖ

పుట్టపర్తి అర్బన్: తప్పులు లేని ఓటర్ల జాబితాను సిద్ధం చేయడమే లక్ష్యంగా పని చేయాలని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ ఎన్నికల అధికారులను ఆదేశించారు. శనివారం పుట్టపర్తిలోని ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల అధికారులు, అఖిల పక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా తయారీ కోసం ఈనెల 21 నుంచి ఆగస్టు 21 వరకూ ఇంటింటి సర్వే జరుగుతుందని, అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలన్నారు. సర్వేలో అర్హులైన యువతీ యువకుల ఓటరు నమోదు, అనర్హులను తొలగించడం, సవరణలు చేస్తామన్నారు. విభిన్న ప్రతిభావంతులు, థర్డ్ జండర్, వంద సంవత్సరాలు వయసు పైబడిన వారిని గుర్తిస్తారన్నారు. పోలింగ్ బూత్ వివరాలు, ఆయా కేంద్రాల్లో సదుపాయాలను గుర్తిస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు నరసారెడ్డి, రంగారెడ్డి, బీఎస్పీ నాయకుడు సుబ్బరాయుడు, టీడీపీ నాయకుడు సామకోటి ఆదినారాయణ, సీపీఎం నాయకుడు గంగాధర్, సీపీఐ నాయకుడు ఆంజనేయులు, తహసీల్దార్ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాలకు కమిటీలు

పుట్టపర్తి: కొత్తచెరువు మండలానికి సంబంధించి వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల కమిటీలను ఎంపిక చేశారు. మండల గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడిగా తలమర్లకు చెందిన ఓబిరెడ్డి, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడిగా నారేపల్లికి చెందిన సంజీవరెడ్డి, ట్రేడ్ యూనియన్ విభాగం మండల అధ్యక్షుడిగా కొత్తచెరువుకు చెందిన వెంకట్రాముడు, పంచాయతీ రాజ్ విభాగం మండల అధ్యక్షుడిగా తలమర్లకు చెందిన కంబన్న, సేవాదళ్ అధ్యక్షుడిగా కనిశెట్టిపల్లికి చెందిన ధనుంజయ్‌ను నియమించినట్లు పార్టీ కార్యాలయం వెల్లడించింది. వీరితో పాటు ప్రతి కమిటీలోను ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను నియమించారు.

ఎంఈఓ-1గా ఖాదర్‌వలి

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి ఎంఈఓ-1గా ఖాదర్‌వలి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన తనకల్లు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పని చేస్తుండేవారు. ఇటీవల ప్రభుత్వం మండలానికి ఇద్దరేసి ఎంఈఓలను నియమించడంతో ఆయన పుట్టపర్తికి బదిలీపై విచ్చేశారు.

ఓటర్ల జాబితా పరిశీలనపై 17న సమావేశం

కనగానపల్లి: ఈ నెల 21 నుంచి జరిగే ఇంటింటా ఓటర్ల జాబితా పరిశీలనపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రమాదేవి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఈ నెల 17న మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం జరుగుతుందన్నారు.

కేశన శంకర్‌రావ్ జన్మదిన వేడుకలు

పుట్టపర్తిటౌన్/ధర్మవరం రూరల్: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్‌రావ్ జన్మదిన వేడుకలను జిల్లా అధ్యక్షుడు నామాల శంకర్ ఆధ్వర్యంలో శనివారం సాయిసదన్‌లో నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. గోవర్దన్, నాయకులు రమణ, హరికృష్ణ, జయచంద్ర, శివప్ప, రాజ్‌కుమార్, లోచర్ల సాయి, టిప్పుసుల్తాన్ పాల్గొన్నారు. అదేవిధంగా గొట్లూరు అనాథాశ్రమంలో బీ శంకర్‌రావు జన్మదిన వేడుకలను నిర్వహించి వృద్ధులకు, అనాథలకు అన్నదానం చేశారు. నారాయణస్వామి, లింగమయ్య, రాజగోపాల్ పాల్గొన్నారు.

ఆలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పూజలు

ధర్మవరం: పట్టణంలోని శివానగర్ అభయహస్త చౌడేశ్వరి దేవాలయంలో శనివారం ఆలయ కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, చేనేత నాయకులు కాచర్ల అంజికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి చైర్‌పర్సన్ ప్రత్యేక పూజలు చేశారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా రెడ్డెప్ప

అమడగూరు: ఓడీచెరువు ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా రెడ్డెప్ప శనివారం బాధ్యతలను స్వీకరించారు. రెగ్యులర్‌గా పని చేస్తున్న ఎంపీడీఓ వరలక్ష్మీ సెలవుపై వెళ్లడంతో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న రెడ్డెప్పకు బాధ్యతలు అప్పగించారు.

రాగిపంట సాగు చేయండి

నల్లమాడ: రాగి పంట సాగుపై రైతులు దృష్టి సారించాలని మండల వ్యవసాయాధికారి సుమతి సూచించారు. జాతీయ భద్రతా మిషన్ కింద వ్యవసాయ కార్యాలయం వద్ద శనివారం వీజీఎల్-357 రకం రాగులు ఉచితంగా, ఇంద్రావతి రకం రాగులు నాలుగు కిలోలు రూ.140 ధరతో రైతులకు పంపిణీ చేశారు.

అమడగూరు: రైతులు రాగి పంట సాగుపై దృష్టి పెట్టాలని వ్యవసాయాధికారులు పేర్కొన్నారు. శనివారం కసముద్రంలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు.

గృహసారథులకు శిక్షణ

ధర్మవరం అర్బన్: జగనన్న సురక్షపై గృహ సారథులకు శనివారం లింగశెట్టిపాళ్యం సచివాలయంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. అనంతరం వార్డులో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. వార్డు సచివాలయాల కన్వీనర్ మాసపల్లి సాయికుమార్ పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టండి

ధర్మవరం: ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పోతలయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సీపీఐ, సీపీఎం, రైతు సంఘం, సీఐటీయూ, ఏఐవైఎఫ్, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

కేసు నమోదు

కదిరి అర్బన్: సున్నపుగుట్టతండాకు చెందిన సాధిక్‌వలీ అనే వ్యక్తి కులం పేరుతో దూషించాడని అదే గ్రామానికి చెందిన సోమ్లానాయక్ శనివారం రూరల్ అప్‌గ్రేడ్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సాధిక్‌వలీపై కేసు నమోదు చేసినట్లు సీఐ సూర్యనారాయణ తెలిపారు.

రాబోవు రోజుల్లో మరింత సంక్షేమం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

బత్తలపల్లి: కులమతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ, మారుతీనగర్‌లో 'గుడ్ మార్నింగ్-ధర్మవరం' కార్యక్రమాన్ని ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డితో కలిసి నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి.. కాలనీలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. తాగునీటి సమస్య ఉందని స్థానికులు వివరించగా సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం జగన్ రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీని ఆదరించాలని, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ ఈడిగ కాశప్ప, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, రామిరెడ్డి, జక్రియా, షేక్షావలి, సాకే గోపాల్, ఈడిగ కృష్ణా, సంద్రా రామకృష్ణ, కుమ్మర వెంకటరమణ పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి అర్బన్: మండల పరిధిలోని ఎగువపల్లి గ్రామంలో జీజీఎంపీ నిధులు రూ.3.50 లక్షలతో కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి శనివారం భూమిపూజ నిర్వహించారు. గ్రామంలో చెరువు మరువనీరు వస్తోందని గతంలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామస్తులు ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనికి స్పందించిన ఆయన కల్వర్టును మంజూరు చేశారు. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. తహసీల్దార్ నటరాజ్, ఎంపీడీఓ అంజనప్ప, సర్పంచ్ ఈశ్వరయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రకాష్, నాయకులు లోకేష్, ఎంపీటీసీ శివకుమార్, గరుడప్ప పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే

ఎన్‌పీకుంట: మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు అచ్చిరెడ్డి గారి పాపిరెడ్డి (83) శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి నాయకులతో కలిసి వెళ్లి పాపిరెడ్డి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా చయ్యప్పగారిపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఆసం నాగిరెడ్డి (76) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని నివాళులు అర్పించారు. ఎంపీటీసీ కొత్తరంగారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, నాయకులు తిరుమలనాయుడు, గంగిరెడ్డి, వెంకటరామిరెడ్డి, నరసింహారెడ్డి, గోపాల్‌రెడ్డి ఉన్నారు.

నల్లచెరువు: కె.పూలకుంట గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త నాగభూషణ యాదవ్ కుమార్తె ప్రమాదవశాత్తూ గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటిలో విశ్రాంతి పొందుతోంది. ఎమ్మెల్యే సిద్దారెడ్డి వెళ్లి పరామర్శించారు.

ప్రశాంతి నిలయానికి జానపద శోభ



బాలవికాస్ చిన్నారుల జానపద నృత్యప్రదర్శన

ప్రశాంతి నిలయం: సత్యసాయి సన్నిధి జానపద శోభను సంతరించుకుంది. పర్తియాత్రలో భాగంగా ప్రశాంతి నిలయానికి విచ్చేసిన అసోంలోని గోలాఘాట్ సత్యసాయి విద్యావిహార్ విద్యార్థులు శనివారం సాయికుల్వంత్ సభా మందిరంలో సత్యసాయి మహాసమాధి చెంత గయాన్ బయాన్ పేరుతో ఆ రాష్ట్ర జానపద సంస్కృతి ఉట్టిపడేలా నృత్యప్రదర్శన చేశారు.

సత్యసాయి చిత్రపటం ఊరేగింపు

ప్రశాంతి నిలయం: విజయనగరం జిల్లా సత్యసాయి భక్తులు పర్తియాత్రలో భాగంగా శనివారం పుట్టపర్తికి చేరుకున్నారు. హనుమాన్ సర్కిల్ నుంచి సత్యసాయి చిత్రపటాన్ని ప్రధాన వీధుల మీదుగా ఊరేగిస్తూ భక్తిగీతాలు ఆలపించారు.